HICON SERIES

CLASS 2 TERM-1

# తెలుగు భారతి

## LESSON 5






*CLICK HERE TO ACTIVATE*

**LESSON**

# 5. వినాయక చవితి

మన దేశంలో అనేక మతాలప్రజలు ఉన్నారు. వారు రకరకాల పండుగలను చేసుకొంటారు. క్రైస్తవులు గుడ్‌ఫ్రైడే, క్రిస్మస్ వంటి పండుగలను, మహమ్మదీయులు రంజాన్, మొహరం వంటి పండుగలను జరుపుకుంటారు. హిందువులు సంక్రాంతి, ఉగాది, శ్రీరామనవమి, వినాయకచవితి, దసరా, దీపావళి వంటి పండుగలను జరుపుకుంటారు. పిల్లలు ఆనందంగా జరుపుకునే పండుగయే వినాయక చవితి. ఈ పండుగను ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రోజున వాడవాడలా వైభవంగా జరుపుకుంటారు.



ఈ పండుగ రోజు ఉదయానే నిద్రలేచి పిల్లలు పత్రిని సేకరిస్తారు. తర్వాత తలస్నానం చేసి, కొత్తబట్టలు ధరిస్తారు. మట్టి వినాయక విగ్రహాన్ని తెచ్చి, పీటపై పెట్టి, పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. పత్రితో వినాయకునికి పూజచేస్తారు.



పిల్లలు భక్తి గీతాలు పాడుతారు. వినాయకునికి సంబంధించిన కథలు చదివి తల్లిదండ్రులకు వినిపిస్తారు. పూజ ముగిసే సమయాన వినాయకునికి టెంకాయ కొడతారు. ఉండ్రాళ్ళు మరియు రకరకాల పిండివంటలు దేవునికి నైవేద్యంగా పెడతారు.

ఈ పండుగ రోజు పిల్లలందరూ ఎంతో ఉత్సాహంగా కనిపిస్తారు. తెలుగువారి పండుగలలో వినాయక చవితి ఎంతో ముఖ్యమైనది. నేటి రోజులలో ఈ పండుగను గ్రామ గ్రామాన ఎంతో వైభవంగా జరుపుతున్నారు. ఐదవ రోజుగాని, ఏడవ రోజుగాని వినాయకుని విగ్రహాన్ని దగ్గరగా ఉన్న చెరువులలో కాని, సరస్సులలో కాని, నదులలో కాని, సముద్రాలలో కాని నిమజ్జనం చేస్తారు. ఈ నిమజ్జన కార్యక్రమాన్ని ఆడంబరంగా జరుపుతారు.



చివరి రోజున నిమజ్జన కార్యక్రమంలో పిల్లలు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు. ఆ రోజు కార్యక్రమంతో పండుగ వేడుకలు సమాప్తమౌతాయి.

## అభ్యాసము

**I. క్రింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. మహమ్మదీయులు ..............................., .............................. వంటి పండుగలు జరుపుకుంటారు.
2. పిల్లలు ఆనందంగా జరుపుకునే పండుగ ..............................
3. వినాయకునికి .............................. కొడతారు.
4. వినాయకుని నిమజ్జనముతో.............................. వేడుకలు సమాప్తమౌతాయి.

**II. ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.**

1. హిందువులు జరుపుకొనే కొన్ని పండుగల పేర్లు తెల్పండి ?
2. వినాయక చవితి ఎప్పుడు వస్తుంది ?
3. వినాయక విగ్రహాన్ని ఎక్కడ నిమజ్జనం చేస్తారు ?

**III. ఈ క్రింది వానికి బహువచనాలు రాయండి.**

ఒక పదము చివర 'లు' చేరితే దానిని బహువచనము అందురు

ఉదా : బాలిక – బాలికలు

1. పండుగ – ........................ 2. రోజు – ........................
3. హిందువు – ........................ 4. వంట – ........................